17వ
సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,13 ఫిబ్రవరి 2024

నర్సాపురం ఉమ్మడి అభ్యర్థి ఖరారు కాలేదు

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఏ షరీఫ్

నర్సాపురం,మేజర్న్యూస్:నరసాపురం అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థినిఅధిష్టానం ఇంకా ఖరారు చేయలేదని, అపోహలకుగురికా వద్దనితెలుగుదేశం పార్టీ పొలి ట్ బ్యూరో సభ్యులు, శాసనమండలి మాజీ చైర్మన్ ఎం ఏ షరీఫ్ వెల్లడించారు. సోమవారంపార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలుగుదేశం,జనసేన, బిజెపిల పొత్తు ఖరారు అయిందని, ఎవరు ఎక్కడ పోటీ చేయాలి. ఎవరికి ఎన్ని సీట్లుఅనే విషయమైపార్టీల అధినాయకులుసమావేశం నిర్వహించారనిఅన్నారు. మరో సమావేశం ద్వారా అభ్యర్థుల వివరాలనుఖరారు చేస్తారన్నారు.ఇప్పటివరకు సీటు ఖరారు అయిందని కొంతమంది చెప్పుకుంటున్న విషయం కేవలం అపోహ మాత్రమే అని షరీఫ్ అన్నారు. తెలుగుదేశం జనసేన పార్టీలతో అకిల పక్షం ఏర్పాటు అయిన విషయం అందరికీ తెలుసని, బిజెపితో కూడా సీట్లసర్దుబాటు జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామరాజు, ఆ పార్టీ యువ నాయకుడు కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు లు మాట్లాడారు. జక్కం శ్రీమన్నారాయణ, వాటాడిఉ మా మహేశ్వరరావు, కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్, కొల్లు పెద్దిరాజు, అందే రామకృష్ణ, గుబ్బల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయాలి

-ఎన్నికల నోడల్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

భీమవరంమేజర్న్యూస్ : ఫిబ్రవరి 12,2024సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఎన్నికలలో నోడల్ అధికారులకు అప్పగించిన బాధ్యతలపై నోడల్ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిఓ, ఏపీవో, సహాయ సిబ్బంది వివరాలను ఆన్‌లైన్ డేటా ఎంట్రీ ప్రక్రియను వారం రోజుల్లో పుర్తి చేయించుటకు డిడివోలు బాధ్యత వహించాలని ఆదేశించారు.ఎన్నికల విధులు నిర్వహణలో ఏఒక్కరికీ మినహాయింపు వుండదన్నారు.పోలింగ్ విధులు నిర్వహించే పోలింగ్ అధికారులకి, సిబ్బందికి త్వరలో పోలింగ్ ప్రక్రియ పై వర్క్ షాపు నిర్వహించడం జరగుతుందని తెలిపారు. మ్నెదటి మీటింగు అర్ఒలతో రెండో మీటింగు ఈఅర్ఒలతో ముడోమీటింగు ఎఈఅర్ఒల తో ఉంటుందని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్, ట్రాన్సిట్ స్ట్రాంగ్ రుమ్‌ల విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. ఎన్నికల పరిశీలకులు అడిగే సమాచారాన్ని అందజేయుటకు సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు.నోడల్అధికారులు వారికి అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి ఎన్నికల విజయవంతానికి కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్చి జిల్లా రెవిన్యూ అధికారి బి.శివనారాయణరెడ్డి,జిల్లా వార్డు,గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు,డిపిఆర్ఓ టి.నాగేశ్వరరావు,పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఉండి టీడీపీ సీటు కోసం

అన్నదమ్ముల పోరాటం

ఏలూరు,సూర్యబ్యూరో : పశ్చిమగోదావరి జిల్లాలోని ఉండి అసెంబ్లీ నియోజకవర్గంలో, తెలుగుదేశం పార్టీలో విచిత్రమైన పరిస్థితి నెలకొంది. అన్నదమ్ముల రాజకీయం ఆసక్తిగా మారింది. ఇద్దరు అన్నదమ్ములు సీటు కోసం ఎవరి స్థాయిలో వారు పోరాడుతున్నారు. ఒకరు మాజీ ఎమ్మెల్యే అయితే, మరొకరు సిట్టింగ్ ఎమ్మెల్యే. తెలుగుదేశం పార్టీకి కంచుకోటగాఉన్నఉండి అసెంబ్లీ నియోజకవర్గంలో సీటు కోసం ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే మంతెన రామరాజు మరోసారి పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు.అయితే ఉండి నుండి పోటీ చేయడానికి తాను కూడా సిద్ధంగాఉన్నానని, తెలుగుదేశం పార్టీ అధినేత నారాచంద్రబాబు నాయుడు ఆమోదం కోసం ఎదురుచూస్తున్నానని మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు (కలవపూడి శివ)ఇటీవల ప్రకటించారు. అయితే తెలుగుదేశం పార్టీ విధానం ప్రకారం సిట్టింగ్ అభ్యర్థులకు మళ్ళీసీట్లుఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు సమాచారం. అయితే ఈవిధానం అమలుచేస్తారోలేదోవేచి చూడాల్సిందే. కాగా కలవపూడి శివ 2009,2014 లో జరిగిన ఎన్నికల్లో అప్పటి కాంగ్రెస్, ఆ తరువాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన పాతపాటి సర్రాజు పై రెండుసార్లు విజయం సాధించారు. అయితే 2014 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం ఆదేశానుసారం కలవపూడి శివ నరసాపురం పార్లమెంట్ అభ్యర్థిగా రంగంలోకి దిగి అప్పటి వైసిపి అభ్యర్థి రఘు రామ కృష్ణంరాజు చేతిలో పరాజయం పాలయ్యారు. ఇప్పుడుశివ అసెంబ్లీకే పోటీ చేయడానికి ఆసక్తి కనపరుస్తున్నారు. ఈసారి ఎంపీ అభ్యర్థిగా ఉమ్మడి టిడిమి జనసేను

ఎమ్మెల్యే మంతెన రామరాజు

మాజీఎమ్మెల్యే వేటుకూరి శివరామ రాజు

బిజెపి అభ్యర్థిగా రఘురామ కృష్ణంరాజు రంగంలోకి దిగనున్నారు. అంతే కాకుండా శివఅసెంబ్లీకిపోటీచేయడానికే ఆసక్తి కనపరుస్తున్నందు వల్ల రాజకీయం ఆసక్తికరంగా, రసవత్తరంగా మారింది . గత ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని15 అసెంబ్లీ స్థానాల్లో తెలుగుదేశం పార్టీ తరఫున పాలకొల్లు లో డాక్టర్ నిమ్మల రామానాయుడు, ఉండిలో మంతెన రామరాజు మాత్రమే విజయం సాధించిన సంగతి విధితమే. మళ్ళీ సిట్టింగులకు స్థానం ఇస్తే, వారిద్దరికీ సీట్లు దక్కనున్నాయి. పాలకొల్లు స్థానం నిమ్మల రామానాయుడు కు పదిలంగా ఉండగా, ఉండి అసెంబ్లీ నియోజకవర్గం సీటు ఆసక్తికరంగా మారింది. ఈ సమస్యను పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రమే పరిష్కరించగలరు. ఏం జరగనుందో వేచి చూడాల్సిందే.

మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే తెల్లం బాల రాజు,ఎంపి అభ్యర్థి కారుమూరి సునీల్



టి నరసాపురం,మేజర్న్యూస్ : ప్రభుత్వం మహిళా సాధికారతకు కట్టుబడి వుందని పోలవరం శాసనసభ్యుడు తెల్లం బాలరాజు తెలిపారు. బొర్రంపాలెం గ్రామంలో వైసిపి ఏలూరు పార్లమెంటు ఇన్ఛార్జ్ కారుమూరి సునీల్ యాదవ్, పోలవరం నియోజకవర్గం ఇన్ఛార్జ్ తెల్లం రాజ్యలక్ష్మీతో కలిసి 4వ విడత ఆసరా చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది అన్నారు.ముఖ్య మంత్రి జగన్మోహనరెడ్డి ప్రతి పథకం మహిళల పేర పెట్టి మహిళా పక్షపాతి అని నిరూపించారని ఆయన తెలిపారు. ఎన్నికల హామీల్లో భాగంగా మండలంలో 1194 గ్రూపుల్లోని 11940 సభ్యులకు 10.79 కోట్ల రూపాయల చెక్కులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు సామంతపూడి బాలసూర్యనారాయణ రాజు,ఎంపీపీడి.లక్ష్మి వెంకటేశ్వరరావు,పోలవరం నియోజకవర్గం పరిశీలకులు వెజ్జు వెంకటేశ్వరరావు,మండలం కన్వీనర్ శ్రీను రాజు, వాసిరెడ్డి మధు,పలువురు సర్పంచ్‌లు ఎంపిటిసిలు నాయకులు పాల్గొన్నారు.

సుబ్బారెడ్డి,గొల్ల బాబురావుకు శుభాకాంక్షలు



అమరావతి/ఏలూరు,మేజర్న్యూస్ :రాజ్యసభ సభ్యులుగా నామినేషన్ దాఖలు చేస్తున్న వై.వి సుబ్బారెడ్డిని, దెందులూరు నియోజకవర్గం కొవ్వలి గ్రామానికి చెందిన గొల్లబాబురావును మర్యాద పూర్వకంగా అమరావతిలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్,ఉంగుటూరుశాసనసభ్యులుఉప్పాలవాసుబాబు.విరితో పాటు పలువురు నాయకులు,కార్యకర్తలు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

11వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు ఆళ్ల నాని శ్రీకారం

ఏలూరు,మేజర్న్యూస్ : ఏలూరు నగరంలో అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా సోమవారం మాజీ డిప్యూటీ సీఎం ఏలూరు శాసనసభ్యులు,ఏలూరు వైసిపి పార్టీ జిల్లా అధ్యక్షులు,పెద్దలు ఆళ్ల నాని,11వ డివిజన్ కార్పొరేటర్ కోయ జయగంగా సత్తిబాబు ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ బొద్దాని శ్రీనివాస్.మేయర్ నూర్జహాన్ పెదబాబు,డిప్యూటీ మేయర్లు,గుడిదేశీ శ్రీనివాస్,నూక పెయి సుధీర్‌బాబు,ఏలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ నెరసు చిరంజీవి, క్లస్టర్ 1 ప్రెసిడెంట్ సుంకర చంద్రశేఖర్, క్లస్టర్3 ప్రెసిడెంట్ మంచెం మైబాబు, మున్సిపల్ కమిషనర్,కోఆప్షన్‌సభ్యులు,చైర్మన్లు, కార్పొరేటర్లు,వైసిపి నాయకులు,కార్యకర్తలు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

తల్లికి వందనం పేరుతో చంద్రన్న భరోసా

- అమ్మఒడి పేరుతో జగన్ దగా
: మాజీ ఎమ్మెల్యే చింతమనేని

పెదపాడు,మేజర్న్యూస్ : అమ్మఒడి పేరుతో జగన్ తల్లులను మోసం చేసి గద్దె నెక్కారని, అటువంటి మోసగాడిని గద్దె దించాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్, దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.పెదపాడు మండలం ఏపూరులో సోమవారం జరిగిన బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ పథకాల విశిష్టతను ప్రజలకు వివరించారు.ఎన్నికల ముందు పాదయాత్ర చేసిన జగన్ అమ్మఒడి పేరుతో చదువుకునే ప్రతి బిడ్డకి ఏడాదికి రూ.15వేలు సాయం అందిస్తానని అబద్ధపు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ఇంటిలో ఒక బిడ్డకే ఇస్తాను అని మాట మార్చి, నమ్మి ఓట్లు వేసిన తల్లులందరిని మోసం చేసాడని అన్నారు. కానీ చంద్రబాబు నాయుడు మాత్రం తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతూ ఉంటే వారికి ప్రతి ఒక్కరికి కూడా ఏడాదికి రూ.15వేలు అందించబోతున్నారని, వీటితో పాటు మరెన్నో సంక్షేమ పథకాలు

అమలు చేయబోతున్నారని అన్నారు. మోసం చేసి గద్దె నెక్కిన జగన్ ని రాబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పి, టిడిపి జనసేన కూటమికి అండగా నిలబడి భారీ విజయాన్ని అందించాలని కోరారు. ఈసందర్భంగా ఏపూరులో జరుగుతున్న చింతమనేని పాదయాత్రలో తమ్మినేని తాతారావు,రాజులపాటిసత్యనారాయణ,రాజులపాటి శ్రీనివాస్ సహా పలువురునాయకులు వైసిపిని వదిలి టిడిపిలో చేరగా,చింతమనేని ప్రభాకర్ వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

జగనన్నకు చెబుదాం-స్పందనలో 235 అర్జీలు స్వీకారం

- జిల్లా రెవిన్యూ అధికారి డి.పుష్పమణి

ఏలూరు,మేజర్న్యూస్ : ఏలూరు కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో సోమవారం జిల్లా రెవిన్యూ అధికారిణి డి.పుష్పమణి, డిఆర్డిఏ పిడి డా.ఆర్. విజయరాజు,హౌసింగ్ పిడి కె.రవికుమార్,ఎపిక్ జోనల్ మేనేజర్ కె.బాబ్జి,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజిలెన్స్ సివిల్ సప్లై అధికారిని దేవకి దేవి,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భానుశ్రీ తో కలిసి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ డి. పుష్పమణి మాట్లాడుతూ ఈ రోజు నిర్వహించిన జగనన్నకు చెబుదాం-స్పందన 235 అర్జీలు స్వీకరించడం జరిగిందని ప్రతి అర్జీ సంబంధిత అధికారులు క్షుణంగా పరిశీలించి సకాలంలోఅర్జీదారుడికినాణ్యమైన పరిష్కారం చూపించాలని తెలిపారు. అందిన అర్జీలలో చేటరాయిగ్రామానికి చెందిన వెంకటేశ్వ రరావు తమకు 3 ఏంటి సర్వీసులు ఉన్నట్లు కరెంటు డిపార్ట్మెంట్ తప్పుగా చూపించారు. తమకు ప్రభుత్వం నుండి రావలసిన రాయితీలు రావడంలేదని 3 కరెంటు సర్వీసులను తొలగించి నాకు న్యాయం చేయమని అర్జీఅందజేశారు.వెంకటాపురం గ్రామానికి చెందిన తేజస్విని తమ పాపకు వినికిడి మిషన్ఇప్పించవలసిందిగా అర్జీ అందజేశారు .పోలవరంమండలం తూటిగుంటకు చెందిన సాంబశివరెడ్డి ఆర్టీజి కొండ రెడ్డి గ్రాంట్లు నుంచి ట్రాక్టర్ మంజూరు చేయమని అర్జీ అందజేశారు. తూటగుంటకు చెందిన కొండ సరిత ఆర్అండ్ఆర్ సంబంధించిన 18 సంవత్సరాలు నిండిన తమకు ప్యాకేజీ మంజూరు చేయవలసిందిగా అర్జీ అందజేశారుచేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్‌పి స్పందనకు 57 ఫిర్యాదులు

- తక్షణమే పరిష్కరించాలని పోలీస్ అధికారులకు ఎస్‌పి ఆదేశాలు

ఏలూరు,మేజర్న్యూస్ :ఏలూరు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో 12వ తేది జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి,ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ స్వరూప రాణి స్పందన కార్యక్రమం నిర్వహించారు. కైకలూరు నుండి ఒక వ్యక్తి స్పందన కార్యక్రమానికి వచ్చి ఎస్పీని కలిసి తన భార్య వేరొకరితో అక్రమం సంబంధం పెట్టుకుని ఫిర్యాదుని చంపడానికి ప్రయత్నిస్తుందని దానికి అత్తమామలు కూడా సహకరిస్తున్నారు అని వారిపై చర్య తీసుకోవాల్సిందిగా కోరారు. జంగారెడ్డిగూడెం నుండి ఒక వ్యక్తి స్పందన కార్యక్రమంలో ఎస్పీని కలిసి ఫిర్యాదు భార్యకు ఉద్యోగం ఇస్తానని చెప్పి నమ్మించి 6 లక్షల రూపాయలు తీసుకుని ఉద్యోగం ఇప్పించకుండా మోసగించిన విషయంపై చర్యలు తీసుకోమని కోరారు. కలిదిండి ఒక వ్యక్తి షాపులో కొడుకు కోడలు ఉంటున్నట్లు ఫిర్యాదుపై అసత్య ఆరోపణలు చేస్తూ ఫిర్యాదికి 30 లక్షలు అప్పు ఉన్నట్లుగా ఆరోపణ చేస్తూ షాపు నుండి గెంటి వేసి చంపుతానని బెదిరిస్తున్న విషయంపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. మండవల్లి మండలం గన్నవరం గ్రామం నుండి ఒక మహిళ ఒక వ్యక్తి పెళ్లి చేసుకుంటానని చెప్పి నమ్మించి శారీరకంగా కలిసి గర్భవతి చేసి అబార్షన్ చేయించి పెళ్లికి నిరాకరించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరింది.దెందులూరు గ్రామం నుండి ఒక మహిళ ప్రేమవాహం జరిగినట్లు ఫిర్యాదుకు ఒక పాప పుట్టినట్లు ఫిర్యాదు భర్తకు ఇంతకుముందే పెళ్లి అయిన విషయాన్ని దాచి 2వ వివాహం

చేసుకున్నట్లు అతనిపై కేసు పెడితే మొదటి భార్య,తన భర్త ఇబ్బందులు గురి చేస్తూ తాను స్నానం చేస్తున్న సమయంలో ఫోటోస్ తీసి అవి సోషల్ మీడియాలో పెడతానని బెదిరిస్తున్న విషయంపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరింది. దెందులూరు మండలం నుండి మహిళ తనకు 9 సంవత్సరాల క్రితం వివాహం అయినట్లు తన భర్త కొంతకాలం తర్వాత చెడు వ్యసనాలకు బానిసయి ఫిర్యాదిని వ్యభిచార గృహానికి అమ్మడానికి బేరం పెట్టినట్లు దానికి ఫిర్యాదు తిరస్కరించినట్లు అప్పటినుండి ఫిర్యాదు భర్త వేధింపులకు గురి చేస్తున్నట్లు దానిపై చర్యలు తీసుకోవలసినదిగా కోరింది. సుమారు 57 ఫిర్యాదులన్నింటి పై సత్వరమే చట్ట ప్రకారం ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి జిల్లా ఎస్పీ ఆదేశాలు ఇచ్చారు.

నూతన ఏపీఎంగా భానుమతి

కుక్కునూరు,మేజర్న్యూస్ : మండలంలోని వెలుగు కార్యాల యంలో ఏపీఎంగా పనిచేసిన శ్రీనివాసరావు సస్పెండ్ కావడంతో ఆ పోస్టు ఇంతకాలం ఖాళీగా ఉంది వారి స్థానంలో నూతన ఏపిఎంగా భానుమతి బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామవరకోట చింతలపూడి మొదలైన మండలాల్లో పనిచేసి ఉన్నానని అలాగే ఇక్కడ కూడా మహిళలకు 24 గంటలు అందుబాటులో ఉండి నా వంతు కృషి చేస్తారని వారు అన్నారు

నేడు జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం

ఏలూరు,మేజర్న్యూస్ : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం ఈ నెల 13వ తేదీ జిల్లా పరిషత్ సమావేశపు హాలులో నిర్వహించడం జరుగుతుందని జిల్లా పరిషత్ సీఈఓ కె. సుబ్బరావు ఒక ప్రకటనలో తెలిపారు.సమావేశంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి జిల్లా పరిషత్ బడ్జెట్ సవరణ అంచనాలు, 2024-25 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనాలపై చర్చించడం,వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో సమీక్షించడం జరుగుతుందని తెలియజేసారు.

శ్రీ పెద్దింటి అమ్మవారికి వెండి కిరీటం

కానుకగా అందించిన గుంటూరు వాసి
పిచ్చయ్య, వారి కుటుంబ సభ్యులు

కైకలూరు, మేజర్ న్యూస్ : కైకలూరు మండలం కొల్లేటి కోట గ్రామంలో శ్రీ పెద్దింటి అమ్మ వారి దేవస్థానం నకు ఈ రోజు గుంటూరు ప్రాంతానికి చెందిన ఎన్.పిచ్చయ్య ,వారి కుటుంబ సభ్యులు శ్రీ పెద్దింటి అమ్మవారికి కేజీ 5.866.000 గ్రాములు వెండి కిరీటం కానుకగా అలయ కార్యనిర్వాహణాధికారి కి అందించారు. అనంతరం అమ్మవారి ప్రతేక దర్శనము కల్పించి శేషా వస్త్రాములతో వారిని సత్కరించి, ఆశీర్వదించిన అనంతరం తీర్ద ప్రసాదములు అందజేశారు. ఈ సందర్భంలో ఆలయ ఉపాప్రధాన అర్చకులు పెటేటి పరమేశ్వర రావు , ఆలయ సిబ్బంది పాల్గొన్నారని ఆలయ కార్యనిర్వాహణాధికారి కె. వి. గోపాలరావు ఒక ప్రకటనలో తెలిపారు.

16న గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలి

పెదపాడు,మేజర్న్యూస్ : కార్మిక రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం ఈ నెల 16న జరుగుతున్న గ్రామీణ భారత్ బంద్ - పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ కోరారు. పెదపాడు నర్రా ఆంజనేయులు భవనంలో కార్మిక సంఘాలు, రైతు సంఘాల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ దేశ సంపదను కట్టబెట్టడం దారుణమని విమర్శించారు. ఢిల్లీ రైతాగ ఉద్యమం సందర్భంగా లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసగించిందన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధరలు ప్రకటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి రెడ్డి లక్ష్మణరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల అధ్యక్షులు గుండపనేని సురేష్, ఆవాజ్ జిల్లా నాయకులు షేక్ కరీముల్లా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జె.సాయి, డివైఎఫ్ఐ మండల నాయకులు షేక్ అహ్మదుల్లా తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేదవాడి గుండెల్లో నిలిచిపోయే వ్యక్తి జగన్

ఉమ్మడి జిల్లా మాజీ స్టీరింగ్ కమిటీ సభ్యురాలు తిరివీధుల శారద

కలిదిండి, మేజర్న్యూస్ : వైయస్సార్ సిపి ఉమ్మడి జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యురాలు, హైకోర్టు న్యాయవాది ,పార్టీ సీనియర్ నాయకురాలు శ్రీమతి తిరువీధుల శారద. ఈరోజు కలిదిండి మండలంలోని సానా రుద్రవరం గ్రామంలో పర్యటించారు. జగనన్న మహిళా పక్ష పాతి అని, మహిళలకు సామాజికంగా, ఆర్థికంగా అన్ని విధాల జగనన్న ప్రభుత్వం వచ్చిన తరువాత జరుగుతున్నదని తెలిపారు.. మహిళలు తీసుకున్న డ్వాక్రా రుణాలను మాఫీ చేయడం చెయ్యటమే కాకుండా ఎన్నో రకాల సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందించి, ప్రతి పేదవాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, అలాంటి మనసున్న మారాజుకు మరి ఒకసారి మనమందరం అత్యధిక మెజారిటీతో గెలిపించి వైయస్సార్ పార్టీకి 175 కు 175 స్థానాలు గెలిచేలా ప్రార్థన చేయాలని ఆమె కోరారు. శారద ఫౌండేషన్ తరపున గ్రామంలోని మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

ఆచంట, మేజర్న్యూస్ : ఆచంట డైలీ మార్కెట్ నందు, సీనియర్ సేవా నాయకుడు జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ బొడ్డు విక్టర్ బాబు దివ్య ఆశీస్సులతో వృద్ధులకు ప్రముఖ సమాజ సేవకులు మదర్ థెరిసా హెల్పింగ్ అషో షియేషన్, వ్యవస్థాపకులు డాక్టర్ సాకా రాజు ఆధ్వర్యంలో మమత స్వచ్ఛంద సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోరుకొండ జాన్ చేతులు మీదుగా పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దీనులపట్ల ప్రేమ కరుణ ఆదరణ చూపించడం సమాజ సేవకులు కోరుకొండ జాన్ ఉదార మనసు కలిగిన దాతృతమని ఇలాంటి వైవిధ్యమైన సేవలు ఎన్నో మరెన్నో పేద ప్రజలకు ఆయన అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సరెళ్ల శివాజి తదితరులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిలో ఏలూరు జిల్లాకు రాష్ట్రంలో 2వ స్థానం

- పాడి రైతుల సేవలో,గుడ్ల ఉత్పత్తిలో 4వ స్థానం

ఏలూరు,మేజర్న్యూస్ : ఏలూరు జిల్లా పాల ఉత్పత్తిలో రాష్ట్రంలో 2వ స్థానము,గుడ్ల ఉత్పత్తిలో 4వ స్థానంలో ఉందని పశు సంవర్ధక శాఖ జేడీ డా.జి.నెహ్రూ బాబు తెలిపారు. సోమవారం ఆయన ఏలూరు జిల్లాలో పశు సంవర్ధక శాఖ ప్రగతిని వివరిస్తూ జిల్లాలో 11 ప్రాంతీయ పశు వైద్యశాలలు,66 వెటర్నరీ డిస్పెన్సరీలు ,57 గ్రామీణ పశు వైద్యశాలలు 537 ఆర్బీకేలు లతో పాడి రైతులకు ఉత్తమ సేవలు అందిస్తూ ఏలూరు జిల్లా రాష్ట్రంలో 4వ స్థానంలో నిలిచిందన్నారు. ప్రతి వైద్యశాలకు,వైద్యశాల స్థాయిని బట్టి ప్రతి 3నెలలకు ఒకసారి 50వేల నుండి లక్ష రూపాయల వరకు స్థానిక అవసరాల ప్రకారం మందులను మెడిసిన్ మేనేజ్మెంట్ సిస్టం(ఎంఎంఎస్) విదానం సంబంధిత పశు వైద్యులు ఇండెంట్ పెట్టిన మందులను హాస్పిటల్‌కు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఆర్‌బికె కు నెలకు 5వేలు చొప్పున ఒక సంవత్సరానికి సరిపడా మందులను అందించడం జరిగిందన్నారు. జగనన్న పాలవెల్లువ ద్వారా మహిళా పాడి రైతులకు మెరుగైన పాలధరను,పాడి రైతుల ఆదాయాన్ని పెంచుటకు ప్రభుత్వం జిల్లాలో అమూల్ డైరీ ద్వారా పాల సేకరణ జరుగుతున్నదన్నారు. జిల్లాలో మొదటి దశలో 12 మండలాల లోని 20 రూట్ల ద్వారా 142 గ్రామాలలో ప్రారంభించబడి రోజుకు 18,000 లీటర్ల పాల సేకరణ జరుగుచున్నదన్నారు. జిల్లాలో 7 నియోజవర్గ స్థాయి పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగ శాలలు మంజూరు చేయబడ్డయన్నరు. జిల్లాలోని మారుమూల ప్రాంతాలలోని పశువులకు అత్యవసర పశు వైద్య సేవలు అందించుటకు అసెంబ్లీ నియోజక వర్గానికి రెండు చొప్పున సంచార పశు వైద్య శాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.24 గం.లు ప్రాతిపదికన పనిచేసే టోల్ ఫ్రీ నంబర్ 1962కి పశువుల యజమానులు,రైతులు కాల్ చేసి సేవలను పొందవచ్చున్నరు. పాడి రైతులు,గొర్రెలు,మేకలు పెంచకదారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం వైయస్సార్ పశు బీమా పథకం ప్రవేశపెట్టిందన్నారు.

అట్టహాసంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

ముదినేపల్లి,మేజర్న్యూస్ : ముదినేపల్లిలో రూ 61 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు , మైక్రో ఫిల్టర్ పైప్ లైన్ నిర్మాణాలకు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ నాయకులతో కలిసి ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనలు చేశారు. ముదినేపల్లిలో పోలీస్ స్టేషన్ బజార్ రూ 30 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డుకు శంకుస్థాపన , మైక్రో ఫిల్టర్ పైప్ లైన్ రూ 16 లక్షలు మరో అంతర్గత సీసీ రోడ్డుకు 15 లక్షలు ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిని వైసిపి అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు ఇస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ బిక్షాలు , రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య , వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత , రాచూరి రాధా , జడ్పిటిసి ఈడే వెంకటేశ్వరమ్మ,ఎంపీటీసీలు జంపాన కోటయ్య, మరీదు నాగయ్య , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన నాయుడు

నర్సాపురం,మేజర్న్యూస్ : ఈ నెల 10న కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక తెలగా కళ్యాణ మండపంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. సుమారు 2000 మంది వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. అదే రోజు కొంతమందికి నియామక పత్రాలు సంస్థల ప్రతినిధులు అందజేశారు. సోమవారం వివిధ సంస్థల నుండి నియామక పత్రాలు రావటంతో ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు తన నివాసంలో అందజేశారు. లక్ష్మనేశ్వరం గ్రామానికి చెందిన వేంద్ర అఖిల్ వర్మతో పాటుపలువురికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

వైయన్ కళాశాలకు పుస్తక వితరణ

నర్సాపురం, మేజర్ న్యూస్ :స్థానిక శ్రీ వైఎన్ కళాశాల పూర్వ విద్యార్థి 1960-61లో చదివిన మెప్పర్ల శ్రీనివాస్ జీయర్ ఇంటిగ్రేటెడ్ వేదిక్ అకాడమిలో ప్రచురితం కాబడిన ఆధ్యాత్మిక తెలుగు సాహిత్య పుస్తకాలను కళాశాల గ్రంథాలయానికి వితరణగా అందజేశారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా.చినమిల్లి సత్యనారాయణ రావు స్థానిక నారాయణ ఫోటో స్టూడియో నారాయణ చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ,' ఎంతో విలువైన, అమూల్య మైన పుస్తకాలను కళాశాల గ్రంథాలయానికి ఇవ్వడం చాలా సంతోషమని, చదివి చాలా కాలమైనా కళాశాలను గుర్తుపెట్టుకుని సేవా చేయడం అభినందించ దగ్గ విషయమని ' ఆయనను ఫోనులో అభినందించారు. కళాశాల అధ్యక్షులు పొన్నపల్లి శ్రీ రామారావు జీయర్ అకాడమీలో ప్రచురితమైన శ్రీ భాష్యం, ఉత్తర రామాయణం వంటి ఎంతో విలువైన అమూల్య సంపద తెలుగు సాహిత్య%శీ%, సంస్కృతం పుస్తకాలను మన కళాశాలకు అందించడం గ్రంథాలయానికి మరో నిధి ఏర్పాటు చేశారని 'ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి పోలిశెట్టి శ్రీ రఘురామ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు, కళాశాల డీన్ డా. గంథం శ్రీ రామకృష్ణ, అధ్యాపకులు బి.ప్రసాద్ పాల్గొన్నారు.

శనివారపు పేట కాజ్ వేపై వంతెన నిర్మించాలి

ఏలూరు,మేజర్న్యూస్ : ఏలూరులోని శనివారపు పేట కాజ్ వే పై వంతెన నిర్మించాలని శనివారపు పేట సిపిఎం శాఖ కార్యదర్శి గొట్టాపు రవి కిషోర్ డిమాండ్ చేశారు. శనివారపు పేటలో సిపిఎం శాఖ సమావేశం గొట్టాపు మురళి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రవి కిషోర్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఏలూరు శనివారపు పేట కాజ్ వే పై వంతెన నిర్మించాలని ప్రజలు కోరుతున్నారని తెలిపారు.వర్షాకాలంలో తమ్మిలేరు పొంగినప్పుడల్లా ఈ కాజ్ వే పై రాకపోకలు స్తంభించిపోతున్నాయని అన్నారు. పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం వల్ల దశాబ్దాల తరబడి ఈ వంతెన నిర్మాణం జరగలేదని విమర్శించారు. ఇటీవల శనివారపు పేట కాజ్వే పై వంతెన నిర్మాణానికి నిధులు విడుదల అయ్యాయని అన్నారని కానీ ఎందుకు వంతెన నిర్మాణం చేపట్టలేదు పాలకపక్ష తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం నగర కార్యదర్శి పి కిషోర్, జిల్లా కమిటీ సభ్యులు గుడిపాటి నరసింహారావు, శాఖ కమిటీ సభ్యులు పిల్ల జోగినాయుడు, జి రంగమని తదితరులు పాల్గొన్నారు.

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలుపు మాదే : జనసేన బాలరాజు

టి.నరసాపురం,మేజర్న్యూస్ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ ప్రభంజనం ఖాయం అని జనసేన పార్టీ పోలవరం నియోజ కవర్గం ఇన్చార్జ్ చిర్రి బాలరాజు అన్నారు. తెడ్లం గ్రామంలో తెలుగుదేశం,జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తల సమావేశం జనసేన పార్టీ మండల అధ్యక్షులు అడపా నాగరాజు అధ్యక్షతన సోమవారం నిర్వహించబడింది.బాలరాజు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో జనసేన,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటుకు కృషి చేయాలని తెలిపారు.టికెట్ ఎవరికి వచ్చిన ఒకరికొకరు సమన్వయంతో పని చేసుకోవాలని కోరారు.వైసీపీ నాయకులు ఓటమి భయంతో పుకార్లు సృష్టిస్తున్నారని ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన ఏలూరు జిల్లా కార్యదర్శి కరాటం సాయి,కార్యదర్శి గడ్డమడుగు రవి కుమార్, దిరిశాల బ్రహ్మంగారు, సంజయ్, దామోదర్ చౌదరి, తెలుగు దేశం పార్టీ నాయకులు బండి శ్రీనివాసరావు, గండ్ర కృపాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటు వేయడం ప్రతి పౌరుడు బాధ్యత

- ఇంచార్జి డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి

భీమవరంమేజర్న్యూస్ :సోమవారం జిల్లా కలెక్టరేటు ప్రాంగణం, స్పందన సమావేశ మందిరంలో స్వీప్ యాక్టివిటీ లో భాగంగా స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలలనుండి వచ్చిన ప్రజలు చేత జిల్లా రెవిన్యూ అధికారి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటు విలువైనదని, ఓటు ప్రజా స్వామ్య పరిరక్షణకు మూలధారమని గుర్తుపెట్టు కోవాలన్నారు. ఓటు నమోదు చేయించుకోవడం, ప్రక్క వారితో కూడా నమోదు చేయించడం ఓటు వేయడం ప్రతి పౌరుడు అత్యంత బాధ్యత అన్నారు.

విద్యావంతులు నిరక్షరాస్యులకు ఓటు విలువ తెలియజెప్పాలని, ఓటు వేయక పోవడం నేరమని, భారత ఎన్నికల కమీషన్ దేశ వ్యాప్తంగా ఈ అంశంపై విస్తృత ప్రచారం చేస్తుందని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న స్వీప్ కార్యక్రమాలు అభినందనీయమని ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి బి. శివన్నారాయణ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, జిల్లా వివిధ శాఖలు అధికారులు, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనరు చెరుకువాడ శ్రీ రంగ సాయి, ప్రచార కమిటీ సభ్యులు పిప్పళ్ళ ప్రసాదు, షేక్ ఛాన్ భాషా, వయోవృద్ధుల సంక్షేమ అప్పిలేటు సభ్యులు మేళం దుర్గా ప్రసాదు, ప్రజలు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో స్పందన

- అధికారులకు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశం

భీమవరం,మేజర్న్యూస్ : కలెక్టరేటులోని స్పందన సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'జగనన్నకు చెబుదాం-స్పందన' కార్యక్రమంలో జిల్లా నలుమూలల ప్రజల నుంచి వచ్చిన వినతులను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సోమవారం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం-స్పందన అర్జీలను అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమం ద్వారా అర్జీదారుల నుండి 230 అర్జీలను స్వీకరించడం జరిగింది.అర్జీలలో కొన్ని ఇలా ఉన్నాయి. మానుకొండ ఇందిర తాడేపల్లిగూడెం మండలం ఎల్.అగ్రహారం గ్రామ నివాసి టిడ్కో గృహాలు,ఎల్‌యన్టి అపార్ట్మెంటు ప్రజలు డ్రైనేజీ వ్యవస్థ లేకుండా చాలా ఇబ్బందులు పడుతున్నామని,శాశ్వత డ్రైనేజి నిర్మించేలోపుగా మురుగునీరు బయటకు పోయేలా తాత్కాలిక ఏర్పాట్లు చేయాలని కోరారు. నోడగల బాలగంగాధర్ పెనుమంట్ర మండలం వెలగలేరు గ్రామ నివాసి నా పట్టాదారు పాస్ పుస్తకంలో తప్పులు ఉన్నాయని,అవి సరిచేయాలని కోరారు.సింగిడి పెద్దింట్లమ్మ ఉండి నిమ్మలపేట నివాసి నా మనవరాలు నన్ను మోసం చేసి స్థలంతో సహా ఇల్లును వ్రాయించుకుంది, ఆలస్యంగా గమనించాను. గతంలో తన కుటుంబ ఆర్థిక పరిస్థితులు చెప్పి 2.50 లక్షలు అప్పుగా తీసుకుందని, నేను వృద్ధాప్యంలో ఉన్నాను నాకు తిరిగి ఇప్పించాలని కోరారు. పోలిశెట్టి సూర్యకాంతం పాలకొల్లు పురపాలక సంఘం పరిధి హౌసింగు బోర్డు కాలని నివాసి నేను వృద్ధురాలిని అనారోగ్యంతో బాధ పడుచున్నాను. పాలకోడేరు మండలం గొల్లలకోడేరు గ్రామ దూరపు చుట్టాలు ఇద్దరు నా దగ్గరకు వచ్చి వైద్యం చేయించుతామని నమ్మబలికి మోసం చేసి 230 గజాలు ఖాళీ స్థలాన్ని వ్రాయించుకుని,నన్ను బయటకు గెంటారు నాకు న్యాయం చేయాలని కోరారు.

- దివ్యాంగుల పట్ల సానుకూల స్పందన

- దివ్యాంగుల సమ్యసలు పట్ల సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి.ఎపి దివ్యాంగ సంఘాల ఐక్య కార్యచరణ సమితిపశ్చిమగోదావరి జిల్లా జెఏసి.సుమారు 20 మంది సభ్యులు జిల్లా కలెక్టరేటుకు వచ్చారు. దివ్యాంగులను దృష్టిలో పెట్టుకుని ప్రాంగణంలోకి జిల్లా కలెక్టర్ స్వయంగా వచ్చి వారితో మాట్లాడి, సమస్యలను అడిగి తెలుసుకుని అర్జీని జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లా అధ్యక్షులు దిడ్ల సురేష్,ఆర్గనైజింగు కార్యదర్శి బొమ్మిడి అప్పారావు, కార్యనిర్వాహక సభ్యులు కందుల సురేష్, మరో 17మంది సభ్యులు కలసి 20 డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని అందించారు.

భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుదల

- మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కెవిఎస్.ప్రసాద్

ఏలూరు,మేజర్న్యూస్ : రోడ్డు ప్రమాదాలు అపారమైన ప్రాణ,ధన నష్టాన్ని కలిగిస్తున్నాయని, రహదారిని ఉపయోగించే మనమంతా భద్రత నియమాలు పాటించడం ద్వారా చాలా ప్రమాదాలను నివారించవచ్చునని మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కెవిఎస్.ప్రసాద్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఉప రవాణా కమిషనర్ ఎస్.శాంతకుమారి అధ్వర్యంలో సోమవారం వట్లూరు సర్ సి.ఆర్.రెడ్డి మహిళా కళాశాల నందు రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనపడని రోడ్డు మలుపులు దగ్గర దాటేప్పుడు ఎక్కువ జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతిఒక్కరు హెల్మెట్, సీటుబెల్ట్ ఉపయోగించడం తప్పనిసరి అన్నారు. వాహనదారులు మలుపు తిరిగేటప్పుడు సిగ్నల్స్ ఇవ్వాలని,వన్ వెలో వాహనము నడపరాదని తదితర విషయాలు వివరించారు. కార్యక్రమములో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు కెవిఎస్.ప్రసాద్, జి.ప్రసాదరావు, కళాశాల ప్రిన్సిపల్ పి.శైలజ, సిబ్బంది కళాశాల బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

బాదరాల - రామసింగవరం రోడ్డుకు మోక్షం

30 ఏళ్ళుగా ప్రజలు ఎదురు చూస్తున్న కల నేటికీ సాకారం

పెదవేగి, మేజర్ న్యూస్: బాద రాలురామసింగవరం ఆయాగ్రామాల ప్రజలు 30ఏళ్లుగా ఎదురు చూస్తున్న కలను దెందులూరు ఎం ఎల్ ఏ కొటారు అబ్బయ్యచౌదరి 2024 నాటికి నెరవేర్చారు.గోపన్నపాలెం నుండిపెదవేగి, కూచింపూడి,రామసింగవరం వరకు గల ఆర్ అండ్ బి రహదారి అభివృద్ధికి దూరమై సుమారు 30 ఏళ్ళు ఆవుతుంది.అప్పటి నుండి ఈ రహదారి అభివృద్ధిని పట్టించుకున్న నాధుడే లేడు. గుంతలు గోతులు తో తూట్లు తూట్లు గా పాడైపోయిన ఈ రోడ్డు లో ప్రయాణించాలంటే ప్రజలు నరకం చూసేవాళ్ళు.ఆటోలు కిరాయి కారులు ఈ రోడ్డులో కిరాయికి రావాలంటే పారిపోయే వారు.అప్పట్లో నియోజక వర్గానికి ఎం ఎల్ ఏ లుగా ప్రాతినిధ్యం వహించిన హేమా హేమీలకు ప్రజలు ఈ రహదారి నిర్మించి పుణ్యం కట్టుకోండి బాబూ అంటూ రామసింగవరం .బాదరాల గ్రామప్రజలు అప్పటి పాలకులకు ఎన్నో దపాలు వినతి పత్రాలు అందించినా ఫలితం లేకుండా పోయింది. ఒకరిద్దరు ఎం ఎల్ ఏ లు తమ హాయాం లో నైనా ఈ రోడ్డు నిర్మాణం ఎలాగైనా చేపట్టాలని చేసిన కృషిఫలించలేదు. రామసింగవరం నుండి బాదరాల బోర్డర్ వరకు ఆర్ అండ్ బి పరిధిలో లేదని ఒకరు.ఈ బిట్టు జంగారెడ్డిగూడెం ఆర్ అండ్ బి డివిజన్ పరిధిలో ఉందని కొందరు.అవన్నీ కాదు రామసింగవరం విద్యుత్ సబ్ స్టేషన్ నుండి బాదరాల బోర్డర్ వరకు రిజర్వ్ పారెస్టు రికార్డుల్లో ఉందని ఈ రోడ్డు నిర్మాణం చేస్తే బిల్లులు రావని కొందరు ఇలా రకరకాలుగా కారణాలు చూపి 30 ఏళ్ళుగా రహదారి అభివృద్ధి చేయలేకపోయారు. ప్రస్తుత దెందులూరు ఎంఎల్ఏ కొటారు అబ్బయ్యచౌదరి 2019 ఎన్నికల బరిలోకి తొలిసారిగా అడుగుపెట్టిన అబ్బయ్యచౌదరి ఎన్నికల ప్రచారానికి రామసింగవరంలో అడుగు పెట్టగానే ప్రజలు రహదారి దుస్థితి వివరించారు వెంటనే స్పందించిన అబ్బయ్యచౌదరి ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఈ రహదారి నిర్మాణం చేస్తాను అని అప్పట్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని లింగపాలెం మండలం బాదరాల.పెదవేగి మండలం రామసింగవరం. కూచింపూడి. పెదవేగి. లక్ష్మీపురం గోపన్నపాలెం.గ్రామాల ప్రజలు దెందులూరు ఎం ఎల్ ఏ అబ్బయ్యచౌదరికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుదల

నరసాపురం,మేజర్న్యూస్: పట్టణంలోని వివిధ మున్సిపల్ పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ స్వీపర్‌లకు జీవో నెంబర్ 21 ప్రకారం గత ఏప్రిల్ నెల నుంచి పెండింగ్లో ఉన్న జీతాలను ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలోస్థానిక మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవెంకటేశ్వరరావు కి వినతిపత్రం అందజేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి మున్సిపాలిటీ స్కూల్లో పనిచేస్తున్న స్లీపర్స్కు జీతాలు ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో పోరాటం చేయగా గతంలో ప్రభుత్వంలు పెడచెవిని పెట్టిన సందర్భంలో హైకోర్టు నుంచి ఆర్డర్ తెచ్చుకుని నాలుగు వేల రూపాయల జీతాన్ని ఆయా మున్సిపాలిటీ ద్వారా పొందుతున్నారన్నారు.ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ స్కూల్ స్వీపర్ కు జీతాలను స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కు బదిలీ చేయడం జరిగిందన్నారు. దీనికి నిరసనగా అనేక పోరాటాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మున్సిపల్ స్కూల్ స్వీపర్ కు యదా విధిగా ఆయా స్కూల్లో కొనసాగిస్తూ జీతాలను మున్సిపాలిటీ ఇవ్వాలని జీవో నెంబర్ 21ని విడుదల చేయడం జరిగిందన్నారు. దీని ప్రకారం గతం నుండి ఏ ఏ స్కూల్లో పనిచేస్తున్నవారికీ స్కూల్లో కొనసాగించి పెండింగ్ జీతాలను ముందు నుంచి చేస్తున్న వారికీ కు ఇప్పించాలని కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి పొన్నాడ రాము స్కూల్ స్వీపర్ లు జి లక్ష్మీ జ్యోతి, ఎం సీతమ్మ,ఏ పద్మ, డి సత్య దేవి,ఎం దేవి, ఏ నాగమ్మ,వేగి వెంకటలక్ష్మి, షేక్ షాలియా బేగం,తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు స్వీపర్ల జీతాల గురించి వినతి

తపన చౌదరితోనే ఏలూరు అభివృద్ధి సాధ్యం

జబర్దస్తీ కళాకారుడు అదిరే అభి

కలిదిండి,మేజర్న్యూస్ : కేంద్రంలో మూడోసారి మోడీ ప్రభుత్వం రాబోతుందని, నిస్వార్థంగా పదహారేళ్లగా ప్రజలకు సేవా చేస్తున్న బిజెపి నేత గారపాటి చౌదరిని ఏలూరు పార్లమెంట్ సభ్యునిగా ఎన్నుకుంటే డబుల్ ఇంజన్ అభివృద్ధి ఖాయం అని జబర్దస్త్ కళాకారుడు అదిరే అభి అన్నారు. కలిదిండి మండలంలోని మూలలంక, కొండంగి, కలిదిండి, కోరుకొల్లు గ్రామాల్లో పర్యటించిన జబర్దస్త్ కళాకారులు, సినీ గాయకులు బిజెపి తరఫున ప్రచారం నిర్వహించి సందడి చేశారు. 2008 నుండి తపన ఫౌండేషన్ ద్వారా మహిళల కోసం కుట్టు శిక్షణ కేంద్రాలు, తాగునీటి ఎద్దడి ప్రాంతాల్లో ఉచిత వాటర్ ట్యాంకర్లు, ఆర్థికంగా వెనకబడ్డ పిల్లల చదువుకు స్కాలర్షిప్లు వంటిని అందిస్తూ సేవా కార్యక్రమాలు వేస్తున్న గారపాటి సీతారామాంజనేయ చౌదరిని బిజెపి ఎంపీగా గెలిపిస్తే ఏలూరు అభివృద్ధిలో ముందంజలో ఉంటుందని అదిరే అభి అన్నారు. మొదటగా మూలలంక గ్రామంలో జబర్దస్త్ కళాకారులు అదిరే అభి, అప్పారావు, బాబీ, వినోద్ (వినోదిని), ఇమ్మాన్యుయేల్ హాస్య భరిత ప్రదర్శనలు చేయగా సినీ గాయకులు లాస్య ప్రియ, అరుణ్ కౌండిన్య లు పాటలు పాడి అలరించారు. బిజెపి పథకాలు గురించి, తపన చౌదరి సేవలపై కొన్ని ప్రశ్నలు వేసి సమాధానం చెప్పిన వారికి బహుమతులను అందించారు. పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై వీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కీర్తి రాంప్రసాద్, కలిదిండి మండల అధ్యక్షులు నంబూరి విజయనసింహరాజు, దున్న రామలింగేశ్వరరావు, గుత్తుల రాము, కోకా శ్రీనివాస్, బి.వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

మూర్ఛ వ్యాధిపై అవగాహనా సదస్సు

ఏలూరు,మేజర్‌న్యూస్ : ఏలూరు దొండపాడు ఉమా ఎడ్యుకేషన్ అండ్ టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం సోమవారం జే అండ్ జే కరుణోదయ విబిన్న ప్రతిభావంతుల విద్యాలయం నందు ప్రపంచ మూర్ఛ వ్యాధి దినోత్సవం సందర్భంగా అవగాహనా సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి కరస్పాండెంట్ హెన్రీ డోమినిక్ కలతోటి పాల్గొన్నారు.అనంతరం హెన్రీ డొమినిక్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ఎపిలెప్సీ డే,ఎపిలెప్సీ కోసం ఇంటర్నేషనల్ బ్యూరో, ఇంటర్నేషనల్ లీగ్ ఎగైనెస్ట్ ఎపిలెప్సీ సంయుక్తంగా రూపొందించిన ఒక గ్లోబల్ ఈవెంట్,ఇది ప్రపంచవ్యాప్తంగా మూర్ఛపై అవగాహనను పెంపొందించడానికి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 2వ సోమవారం జరుపుకుంటారన్నారు.ఈ కార్యక్రమంలోసంస్థకో ఆర్డినేటర్ డి.శ్రీనివాసరెడ్డి,జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం సిబ్బంది,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆటోలు,టాక్సీలపై ఈ-చలానాలు రద్దు చేయాలి

ఏలూరు,మేజర్‌న్యూస్ :ఏలూరు నగరంలో స్టాప్ లైన్ వైలేషన్ పేరుతో ఆటోలు, టాక్సీలు ఇతర వాహనాలపై విధించిన ఈ-చలానాలను బేషరతుగా రద్దు చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్(ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్) ఏలూరు జిల్లా కార్యదర్శి జే గోపి డిమాండ్ చేశారు. సోమవారం జూట్ మిల్ సెంటర్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు ఆటోలు,టాక్సీలతో భారీ ర్యాలీ, అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద ధర్నాను ఉద్దేశించి జే.గోపి మాట్లాడారు.ఏలూరు నగరంలోని పాత బస్టాండ్ వద్ద గల సిగ్నల్ పాయింట్ స్టాప్ లైన్, సీసీ కెమెరాలు సరైన క్రమ పద్ధతిలో లేవని, వాటిని క్రమబద్ధీకరించాలని అప్పటివరకు విధించిన చలానాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ర్యాలీ ధర్నా నిర్వహణకు బుద్ధ నాగసూరిబాబు దుర్గారావు మెరుగు రాఘవ వల్లూరి ఆంజనేయులు నాయకత్వం వహించారు.

బోడపాడులో బిజెపి 'పల్లెకు పోదాం'



పెంటపాడు, మేజర్‌న్యూస్: పెంటపాడు మండలం బోడపాడు గ్రామంలో పల్లె కు పోదాం (గావ్ చలో అభియాన్) కార్యక్రమములో బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్ష్యులు నరిశే సోమేశ్వరరావు ప్రవాస్ గా వెళ్లి జండా ఆవిష్కరణ చేసి గోడలపై ఆంధ్రాలో ఒకసారి కేంద్రములో మూడో సారి బిజెపి ప్రభుత్వం రావాలని కోరుతూ గోడలపై పెయింటింగ్ వేశారు. నరిశే సోమేశ్వరరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రధాని మంత్రి అయినప్పటి నుండీ దేశములో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారని సంక్షేమం అభివృద్ధి రెండు రెండు కళ్లు గా చూసుకున్నారని అయోధ్యలో భవ్య రామ మందిరం ఏర్పాటు తర్వాత ప్రతిపక్షాలకు మాటలు ఏమి లేవని కేంద్రములో మూడో సారి బిజెపి ప్రభుత్వం 400 సీట్లు తో ఏర్పాటు చేసి ప్రజలు ఎన్నో సంక్షేమాలతో పాటు దేశ భద్రత లో ప్రపంచానికి ఆదర్శం గా ఉంటూ గ్లోబల్ లీడర్ గా నరేంద్ర మోడీ జీ ఉన్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త మోడీ జి పథకాలు ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని తెలిపారు. గ్రామములో పెద్దలను కలిసి నరేంద్ర మోడీజీ చేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలను తెలుపుతూ అయోధ్యలో శ్రీరామ ప్రతిష్ట కు మద్దతు గా పోస్ట్ కార్డు ద్వారా ధన్యవాదాలు తెలపాలని సూచించారు . బిజెపి బోడపాడు గ్రామ ఇంచార్జి రాజా బాలాజీ సహకారం తో గ్రామములో ఇంటి ఇంటికి పల్లెకు పోదాం కరపత్రాలు పంచారు. ఈ కార్యక్రమములో బిజెపి పెంటపాడు మండల అధ్యక్ష్యులు దత్తు ప్రసాద్ నాయకులు ప్రధాన కార్యదర్శి ఇమ్మంది శ్రీను , కట్టుంగ శ్రీను ,మారిశెట్టి నరసింహ మూర్తి , ఓబీసీ నాయకులు, పాటె నాగేశ్వరరావు ,పాండు రంగారావు బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

మాటకంటే ఓటుకు విలువ ఎక్కువ

మంచి నాయకున్ని ఎన్నుకోండి: బొలిశెట్టి

తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: తాడేపల్లిగూడెం మండలం జగ్గన్నపేట గ్రామంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పల్లె పోరు కార్యక్రమం నిర్వహించారు. అక్కడున్న ప్రజలు నాయకులు పూలు జల్లుతూ బొలిశెట్టి శ్రీనివాస్ కు ఘన స్వాగతం పలికారు. తదనంతరం ప్రజలతో మమేకమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అవినీతిని అంతం చేసేందుకే జనసేన పంతం అంటూ పవన్ కళ్యాణ్ మన ముందుకు రానున్నారని సరైన నాయకున్ని మనం ఎన్నుకోవాల్సిన అవసరం ఆవశ్యకత ఉందని అన్నారు. మద్యపాన నిషేధం చేస్తానంటూ ఎన్నికల ముందు వాగ్దానాలు ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు కల్తీ మందు తాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతుందని ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. సజ్జలకు ఇచ్చే జీతంతో జగ్గన్నపేటలో అన్ని రోడ్లు వేయవచ్చని రోడ్ల దుస్థితి పై వ్యంగ్యంగా మాట్లాడారు. దీపావళి షాపులు మందుల షాపులు దగ్గర డబ్బులు తీసుకుంటున్న ఈ అవినీతి మంత్రిని మనం ఓటేసి గెలిపించుకున్నాం. ఫలితంగా గూడెంలో ఏది కట్టాలన్న మంత్రికి మడుపులు చెల్లించుకోవాల్సిందే లేదంటే గృహప్రవేశాలు కూడా చేయనివ్వరు. మంత్రి అవతారం వచ్చాక రౌడీయిజం మంత్రి అరాచకాలు లేకుండా పోయిందని రానున్న కాలంలో మంచి నాయకుడిని ఎన్నుకోవాలంటూ జగ్గంపేట ప్రజలకు హితవు పలికారు.

ఈడా సమావేశంలో రూ.3 కోట్ల 90 లక్షల పనులకు ఆమోదం

ఏలూరు,మేజర్‌న్యూస్ : మాజీ డిప్యూటీ సీఎం, ఏలూరు శాసనసభ్యులు ఆళ్ల నాని ఆదేశాలమేరకు సోమవారం ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ఈడా)సమావేశం జరిగింది. ఆఫీసులో బోర్డ్ మీటింగ్ లో రూ. 3కోట్ల 90 లక్షల తో పలు అభివృద్ధి, సుందరీకరణ పనులుఆమోదించారు.ఈడా వైస్ చైర్మన్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ ఆదారిటీ చైర్మన్ బొద్దాని శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ ప్రోగ్రామ్ లో బోర్డ్ మెంబర్స్,పిఓలు, డిఈలు,ఎస్ ఇ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

కవిటంలో అతిరుద్ర మహాయోగ ఉత్సవం

పాల్గొన్న మంత్రి కారుమూరి, శేషు బాబు, సినీనటి ఊహ

పాలకొల్లు,మేజర్‌న్యూస్: కవిటం గ్రామంలో శ్రీ సహస్ర చండీ సహిత మహాసౌర పూర్వక చతుర్వేద స్వాహాకార సహిత దశ మహావిద్య పూర్వక అతిరుద్ర మహాయాగ మహోత్సవంలో భాగంగా రెండో రోజైన సోమవారం వేదపండితులు రుద్ర హోమం పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పెనుమంట్ర మండలం నెలమూరు కు చెందిన శ్రీ ఉమా రామలింగేశ్వర ట్రస్ట్, శర్వాణి స్కూల్ ఆధ్వర్యంలో దాతలు, భక్తులు, గ్రామస్తుల సహకారంతో ఈ యాగ మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. యాగ మహోత్సవంలో భాగంగా పలు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, టిటిడి సభ్యులు మేకా శేషుబాబు, ప్రముఖ సినీ హీరో శ్రీకాంత్ సతీమణి ఊహ, కుమారుడు రోషన్, అనుశ్రీ ఫిలిమ్స్ అధినేత అనుశ్రీ సత్యనారాయణ, అనురాధ దేవి దంపతులు యాగ మహోత్సవం, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాత్రి కాణిపాకం శ్రీ సిద్ధి బుద్ధి సమేత వరసిద్ధి వినాయక స్వామి కళ్యాణోత్సవం వైభవంగా జరిపారు. ఆధ్యాత్మికవేత్త జంధ్యాల శ్రీనివాస శర్మ(నెలమూరు శర్మ), కవిటం సొసైటీ చైర్మన్ కర్రి శ్రీనివాసరెడ్డి, గుడిమెట్ల రామ కనకారెడ్డి, సత్తి మురళీకృష్ణ రెడ్డి , సత్తి రామచంద్రారెడ్డి, గాదే శ్రీనివాసరావు, పడాల వెంకట సత్యనారాయణ రెడ్డి, కర్రి రామిరెడ్డి కర్రి గంగాధర రెడ్డి, బాలాజీ రెడ్డి, వైస్ ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు తదితరులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

మున్సిపల్ కార్మికుల హామీలను తక్షణం అమలు చేయాలి

ఏలూరు,మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణం అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఏలూరు జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు సోమవారం నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరై నిరసన తెలిపారు. మంగళవారం ఉదయం గం.11 లకు ఏలూరు నగర కార్పొరేషన్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలతో ప్రభుత్వ వైఖరికి నిరసనగా ధర్నా జరుగుతుందన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో ఏలూరు నగర యూనియన్ అధ్యక్షులు యలగాడ దుర్గారావు,జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డికార్ల నాగబాబు, యూనియన్ నగర కార్యనిర్వాక అధ్యక్షులు యలగాడ శివకుమార్, బంగారు దుర్గాప్రసాద్, కిలారి వెంకన్న, బాబు, ఇంటి అశోక్,పి వంశీ,సిరంశెట్టి సురేష్,భవాని పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక అభివృద్ధికి వైఎస్ఆర్ ఆసరా

- ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు

ముదినేపల్లి ,మేజర్‌న్యూస్ : మహిళల ఆర్థిక అభివృద్ధికి వైయస్సార్ ఆసరా దోహదపడుతుందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరావు ,ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పేర్కొన్నారు. మండలంలోని సింగరాయ పాలెం గ్రామంలో నాలుగో విడత వైఎస్ఆర్ ఆసరా చెక్కులను ఎమ్మెల్యే , ఎమ్మెల్సీలు మండలంలోని డ్వాక్రా మహిళలకు నాలుగో విడత రుణ మాఫీగా 1258 గ్రూపులకు 12630 మంది సభ్యులకు గాను 47 కోట్ల 11 లక్షల 23 వేల 534 రూపాయలు మంజూరైన చెక్కులను వారికి అందజేశారు. నవరత్నాల్లో సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని

నాలుగో విడత అందజేయడం ద్వాక్రా అక్క చెల్లెమ్మలకు ఎంతో అండగా ప్రభుత్వం నిలబడిందన్నారు. మహిళల స్వయం సంఘాలకు ఆసరా , చేదోడు, చేయూత పథకాలు ఇచ్చి వారికి ఎన్నుదన్నుగా నిలిచిందన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మహిళలు అండగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ , జడ్పిటిసి ఈడే వెంకటేశ్వరమ్మ , రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య , వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత , రాచూరి రాధ , మండల పార్టీ అధ్యక్షులు మోట్రు ఏసుబాబు , నాయకులు బొయిన రామరాజు , అల్లాబక్షు , కోమటి విష్ణువర్ధన్ , సాక్షి సాయి , ఏపీఒ బత్తిన సత్యనారాయణ , ఇబ్బంది , డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

అలరించిన అష్టావధానం

తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్: మేధస్సుతో కూడిన అపురూప మైన సాహితీ ప్రక్రియ అష్టావధానమని బి.వి.ఆర్ కళా కేంద్రం వ్యవస్థాపకులు బుద్దాల వెంకట రామారావు పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం షిర్డీ సాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో తెలుగు సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం జరిగిన భగవద్గీత అష్టావధాన కార్యక్రమం అలరించింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న బుద్దాల రామారావు మాట్లాడుతూ ప్రపంచ భాషల్లో తెలుగు భాషకు మాత్రమే ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని ఆయన అన్నారు. అష్టావధానం, శతావదానం నేత్రావధానం, సంగీత అవధానం , సహస్ర అవధానం, గణిత అవధానం తదితర ఎన్నో ప్రక్రియలు ఉన్నాయన్నారు. వీటిలో భగవద్గీత అష్టావధానం ఎంతో గొప్పదని తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు పెట్టని కోటని పేర్కొన్నారు. తెలుగు సాహితీ సమాఖ్య అధ్యక్షులు మండా బ్రహ్మాజీ సభకు అధ్యక్షత వహించారు.

అవధానం చేసిన తిరుపతి రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్థి యర్రంశెట్టి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచానికి భగవద్గీత దిక్సూచి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శిరిడి సాయి స్కూల్ ప్రిన్సిపాల్ జంగా శ్రీనివాస్ రామ రాయ్, మండవల్లి చెన్న నాగేంద్ర, గరికిపాటి బాపయ్య శర్మ, సూరంపూడి వెంకటరమణ, పసుపులేటి రామచంద్రరావు, పైలు శ్రీనివాసరావు, కోపల్లె శ్రీనివాసరావు మాడభూషి జ్యోతి కుమారి, ఈదుపల్లి మాధవి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విజిలెన్స్ దాడులు

ముసునూరు, మేజర్‌న్యూస్: ముసునూరు మండలంలోని రమణక్కపేట సెక్షన్ పరిధిలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి అదనపు లోడు వినియోగిస్తున్న వినియోగదారుల నుండి 2.84 లక్షలు రూపాయలు జరిమానా విధించినట్లు విజిలెన్స్ ఈఈ కే వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రమణక్కపేట సెక్షన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల గృహాలు, వాణిజ్య సర్వీసెస్ లపై విద్యుత్ శాఖ విజిలెన్సు అధికారులు సోమవార ఆకస్మిక తనిఖీలు నిర్వహించారన్నారు. ఈ దాడుల్లో విజిలెన్స్ అధికారులు 41 బృందాలుగా ఏర్పడి 2,165 గృహ సర్వీసులు, 303 వాణిజ్య సముదాయాలను తనిఖీ చేసి, వాటిలో 100 సర్వీసులకు అదనపులోడు (146 కేడబ్లూ) వినియోగిస్తునట్లు గుర్తించి వారికి రూ. 2,84,000లు జరిమానా విధించడం జరిగిందన్నారు. విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరమని, విద్యుత్ చౌర్యం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరిగినట్లయితే ఈ నెంబర్లకు 9493174284, 9493174285, 8331014951 సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ తనిఖీలలో నూజివీడు ఈఈ ఏ సత్యనారాయణ, ఏడిఈ ఎం పోతురాజు, రమణక్కపేట ఏఈ హేమసుందర్ కుమార్, నూజివీడు డివిజన్ పరిధిలోని డిఈఈ లు, ఏఈ లు, లైన్ ఇన్స్పెక్టర్లు, లైనమన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా టిడిపి ఇన్చార్జి బడేటి చంటి పుట్టినరోజు వేడుకలు

ఏలూరు, మేజర్ న్యూస్: టిడిపి ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పుట్టినరోజును పురస్కరించుకుని టిడిపి ఎస్ సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ ఆధ్వర్యంలో మూడో డివిజన్ టిడిపి కార్యకర్తలు, పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను వ్యక్తిగతంగా కలిసి శుభాకాంక్షలు తెలుపారు. జీవితాంతం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, రాబోయే ఎన్నికలలో ప్రజాప్రతినిధిగా విజయం సాధించి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో సయ్యద్ కరీం, షేక్ మస్తాన్, కలిదిండి సతీష్ రాజు, మర్రి ఏసు, సిరి శెట్టి నారాయణ ప్రసాద్, టిడిపి మూడవ డివిజన్ అధ్యక్షులు చనపతి రమణ తదితరులు ఉన్నారు. అదే విధంగా ఈరోజు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) గారి జన్మదిన సందర్భంగా ఉదయం తొమ్మిది గంటలకు ఐదో డివిజన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు గారి క్యాంప్ కార్యాలయంలో %×జవీ% పాస్టర్ దేవదాసుఏబు గారిచేత ప్రార్థన చేయించిన డివిజన్ నాయకులు పరసా రాంబాబు, కంపా విటల్, మా ఊరి గంగాధర్, నల్లమాటి వెంకటలక్ష్మి, రమణ, సత్యనారాయణ కార్యకర్తలు పాల్గొన్నారు అనంతరం కనకదుర్గమ్మ గుడిలో పూజలు చేయించి 10 గంటలకు చంటిగారి జన్మదిన కార్యక్రమంలో పాలు పంచుకొని డ్రై ఫ్రూట్స్ బొకేతో అభినందించిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు గారి మిత్ర బృందం.

బడేటి రాధాకృష్ణయ్య (చంటి) జన్మదినం సందర్భంగా సోమవారం ఉదయం ఐదో డివిజన్ లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు క్యాంప్ కార్యాలయంలో ఐసీఎమ్ పాస్టర్ దేవదాసుఏబు చేత ప్రార్థన చేయించారు.డివిజన్ నాయకులు పరసా రాంబాబు, కంపా విటల్, మా ఊరి గంగాధర్, నల్లమాటి వెంకటలక్ష్మి, రమణ, సత్యనారాయణ కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం కనకదుర్గమ్మ గుడిలో పూజలు చేయించి 10 గంటలకు చంటి జన్మదిన కార్యక్రమంలో పాలు పంచుకొని డ్రై ఫ్రూట్స్ బొకేతో తెదేపా రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు మిత్ర బృందం శుభాకాంక్షలు తెలిపారు.

200 మంది కూచింపూడి గ్రామస్తులు వైసిపీలో చేరిక

కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి

పెదవేగి, మేజర్ న్యూస్: పెదవేగి మండలం కూచింపూడి గ్రామంలో టిడిపి పార్టీకి భారీ షాక్ తగిలింది. సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న సంక్షేమాభివృద్ధికి, అలాగే దెందులూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై 200 మంది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి సమక్షంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి చేరిన వారందరికీ కండువాలు కప్పి వైయస్ఆర్సీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. చేరికల కార్యక్రమానికి ముందు కూచింపూడి మెయిన్ రోడ్డు నుండి వైయస్ఆర్ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మహానేత వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, సొసైటీ అధ్యక్షులు, వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారులు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ఏలూరు,మేజర్‌న్యూస్ :2023 డిసెంబర్ 2024 జనవరి మాసాలలో మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం డిఎంఏ అధికారులు ఇచ్చిన హామీ లను తక్షణమే అమలు చేయాలని కోరుతూ ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏలూరు కోట దిబ్బ ఎస్ ఆర్ వన్ వద్ద ఉద్యోగ సిబ్బంది నల్ల రిబ్బనులు ధరించి నిరసన తెలిపారు. ఏఐటియుసి అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం నాడు కోట దిబ్బ ఏఐటీయూసీ కార్యకర్తలు మస్తార్ టైంలో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ అప్పలరాజు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్ఎంవి సుబ్బారావు సిహెచ్ హరినాథ్ బాబు బి దుర్గాప్రసాద్ డి వెంకట్ ఎం సయ్యద్ బాజీ సిహెచ్ శ్రీనివాస్ డి రాము ప్రమోద్ ఆర్ శ్రీనివాసరావు ఎస్ గౌరీ శంకర్ ఎస్ కే ఆలీ ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

సాట్‌లో సత్తా చాటిన మాంటిసోరి విద్యార్థులు

పాలకొల్లు, మేజర్ న్యూస్: సైంటిఫిక్ ,ఆప్టిట్యూడ్ టెస్ట్ (సాట్) నందు రాష్ట్ర ర్యాంకులతో సత్తా చాటిన ఉల్లంపర్రు మాంటిస్సోరీస్ విద్యార్థులు రాష్ట్ర ర్యాంకులతో సత్తా చాటుతున్న ఉల్లంపర్రు మాంటిస్సోరీస్ విద్యార్థులు పోటీ పరీక్షల ఫలితాల్లో అగ్రగామి ఉల్లంపర్రు మాంటిస్సోరిస్ స్కూలు విద్యార్థులు సాట్ సైంటిఫిక్ , ఆప్టిట్యూడ్ టెస్ట్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన ముగ్గురు విజేతలు వారిని అభినందించడానికి ముఖ్యఅతిథిగా పాలకొల్లు మున్సిపల్ కమిషనర్ శేషాద్రి పాల్గొన్నారు, ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యాభోదన అంతా కూడా బట్టి విధానం ద్వార విద్యనూ బోదిస్తున్నారని అవి కేవలం ర్యాంకులుకు మాత్రమే పనికివస్తాయి. భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్, లు అవ్వడానికి ఈ అప్లికేషను మెథడ్లో వారికీ ఎంతగానో ఉపయోగప డుతుందని అన్నారు , సైంటిఫిక్ , ఆప్టిట్యూడ్ టెస్ట్ లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన ఈముగ్గురు విజేతలు అప్లికేషను మెథడ్లో ఇక్కడ విద్యాభోదన జరుగుతుంది కాబట్టి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించగలిగారు అని అన్నారు అప్లికేషను మెథడ్లో.విద్యార్థులకు, స్కూల్ యాజమాన్యంకి అభినందనలు తెలియజేసారు. అడ్మినిస్ట్రే టరు మద్దాల వాసు ముగ్గురు విజేతలను అభినందిస్తూ, స్టేట్ ఫస్టుర్యాంకు సాధించిన 6వ తరగతి విద్యార్థిని ఎ.సాయి లలితాంజలికి రూ.2వేలు రివార్డును అందజేసారు.

స్టేట్ 3 వర్యాంకు సాధించిన 5వ తరగతి విద్యార్థి కె.శ్రీనాథ్ శర్మ స్టేట్ 3 వ ర్యాంకు సాధించిన 7వ తరగతి విద్యార్థి కె.హిరణ్య స్టేట్ 3 వ ర్యాంకు సాధించిన 9వ తరగతి విద్యార్థి ఎ.వహ్నిక సర్వాణి కి షీల్డ్ అందచేసారు, ఈ కార్యక్రమంలో సెక్రెటరీ , కరస్పాండెంటు మద్దాల రాంప్రసాద్ , స్కూల్ ప్రిన్సిపాల్ వసంత లక్ష్మి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.